2.	**Loan A/c No. MFLTELSECUL000005138337** **Mr. Chaitanya Bheemagani** (Borrower) **Mr. Bheemagani Srihari** (Co- Borrower) **Mrs.Bheemagani Sucuna** (Co- Borrower) **Residential and property address situated at:** H. No.1-60-40, Brahmapuri Colony, Mallapur, Near 51 Bus Stop, Hyderabad, Telangana-500076	**14-07-2025** / **04-07-2025**	**Rs. 36,63,091.86/-** (Rupees Thirty-Six Lakhs Sixty-Three Thousand Ninety-One and Eighty-Six Paise Only) as on 14-07-2025	All that the piece and parcelof Plot No.1, in Survey No.135 &136, admeasuring 295.00 Sq. Yds or 247 Sq.Meters., Situated at Block No.1, Bhampuri colony, MALLAPUR village, Uppal mandal, Kapra municipality, Ranga Reddy Dist, Telangana-500076., and bounded by:- **Property boundaries:-** North by: Neighbour's Plot, South by: 20'WideRoad, East by: Plot No.2, West by: Neighbour's Plot.
3.	**Loan A/c No. MFLTELSECUL000005139336** **Mr. Naveen Kumar P** (Borrower) **Mrs. Paka Saritha** (Co-Borrower) **Residing at:** H No 1 1 72 1 A Beside Fire Station Peddapally Mandal Peddapalle Karim Nagar Telangana 505172 **Property address situated at:** Open Plot No 68, Sy No 467, Bandampalli H/o Peddapalli Village, Peddapalli., Opposite BRS Bavan, Karim Nagar, Telangana-505172	**14-07-2025** / **04-07-2025**	**Rs. 60,63,622.06/-** (Rupees Sixty Lakhs Sixty-Three Thousand Six Hundred Twenty-Two and Six Paise Only) as on 14-07-2025	All that the Constructed Property Plot No 68 in Survey No 467 to an extent of 528.30 Sq. Yards as equivalent to 441.71 Sq.Meters Situated at Bandampalli H/o Peddapalli Village (Code No.2016012) Grampanchayathi Bandampalli, Mandal Parishad Peddapalli, District: Peddapalli, With in The Registration District Karimnagar And Sub District Peddapalli bounded by: (Which is hereinafter referred to as the "Said Property"). **As per title deed the said property is bounded as under:-** North by: 21'-0" Wide Road, And Plot No 67, South by: Open Place of Muthyam Rajaiah, East by: Open Place of Others, West by: 18'-0" Wide Road, And Plot No 69

If the said Borrower, Co-Borrower(s) & Guarantor(s) fails to make payment to **MFL** as aforesaid, **MFL** shall be entitled to take possession of the secured asset mentioned above and shall take such other actions as is available to the Company in law, entirely at the risks, cost and consequences of the borrowers. The said Borrower(s), Co-Borrower(s) & Guarantor(s) are prohibited under the provision of sub section (13) of section 13 of SARFAESI Act to transfer the aforesaid Secured Asset(s), whether by way of sale, lease or otherwise referred to in the notice without prior consent of **MFL.**

Place : Telangana
Date : 28.07.2025

Sd/- Authorised Officer
For Muthoot Fincorp Limited

Muthoot Finance — GOLD AUCTION NOTICE

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged with under mentioned branches of the company, which were overdue for redemption and which have not been redeemed so far in spite of repeated notices, will be auctioned at the concerned Taluk Auction centers as per the details given below. In any case if the auction could not be conducted on the below said date, the Auctioneer is having the right to postpone the auction to following 2nd auction dates or on subsequent dates at given centers without any further notice. Any change in auction date will be published at the place of auction.

1st auction date : 04.08.2025,10:00AM, Auction Centre : Muthoot Finance Ltd,317/A-Main Road, Near Bus Stand, Bhoopalapally (Bhoopalapally Taluk)
2nd auction date : 05.08.2025,10:00AM, Auction Centre : Muthoot Finance Ltd.,H.No.317/A-Main Road, Near Bus Stand, Bhoopalapally, Dist:-Jayashankar Bhoopalpally,506169 (Bhoopalapally District)
BHOOPALAPALLY - (AP)(4201)- ZIP- 27, MSL- 22502, 26288,

1st auction date : 04.08.2025,04:00PM, Auction Centre : Muthoot Finance Ltd,H-No:2-132 To 2-137, Opp:Nagara Panchayat, Main Road Parkal (Parkal Taluk)
2nd auction date : 05.08.2025,04:00PM, Auction Centre : Muthoot Finance Ltd., # 8-7-152 To 158, First Floor, Beside Sunil Theatre, Station Road-506002 (Warangal District)
PARKAL - (AP)(3371)- MHL- 526,

Note: Customers can release the gold ornaments before the auction date (04.08.2025).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate.
(Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

Place : WARANGAL
Date : 28.07.2025

VEEJAY TERRY PRODUCTS LIMITED

Regd. Office: No.8, A.T.T Colony, Coimbatore - 641 018. Tel: 0422-2210132, 2214327.
website: www.veejayterry.com, e-mail: vjtpcbe@gmail.com, CIN: U17231TZ1987PLC002004

NOTICE OF THE 38TH ANNUAL GENERAL MEETING AND E-VOTING INFORMATION

Dear Members,
Notice is hereby given that 38th Annual General Meeting (AGM) of the Company will be held at 04.45 PM IST, on Friday, the 22nd day of August 2025 through Video Conference (VC)/ Other Audio Visual Means (OAVM) to transact the business, as set out in the Notice of AGM dated 28th June, 2025.

The Company has sent the Notice of AGM, Annual Report to those shareholders holding shares of the Company as on the 18th July, 2025 through e-mail to the Members whose email addresses are registered with the Company / RTA/ Depositories in accordance with the Circulars issued during 2020, 2021, 2022, 2023 and 2024 issued by the Ministry of Corporate Affairs (MCA Circulars).

The AGM Notice along with the explanatory statement and the Annual Report for the Financial year 2024-25 is available and can be downloaded from the Company's website www.veejayterry.com and in the website of M/s. MUFG Intime India Private Ltd., (Formerly known as Link Intime India Private Ltd.) at **https:\\instavote.linkintime.co.in.**

Members can attend and participate in the Annual General Meeting through VC/OAVM facility only. The instructions for joining the Annual General meeting are provided in the Notice of the Annual General Meeting. Members attending the meeting through VC/OAVM shall be counted for the purposes of reckoning the quorum under Section 103 of the Companies Act, 2013.

In Compliance with Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules 2014 as amended from time to time the Members are provided with the facility to cast their votes on all resolutions as set forth in the Notice of the AGM using remote electronic voting system (remote e-voting) provided by the M/s. MUFG Intime India Private Ltd., (Formerly known as Link Intime India Private Ltd.) Additionally the Company is also providing the facility of voting through e-voting system during the Annual General Meeting (e-voting). Detailed procedure for remote e-voting / e-voting is provided in the Notice of the Annual General Meeting. For further details in connection with e-voting, members may also visit the website **https:\\instavote.linkintime.co.in.**

The Board of Directors of the Company has appointed Sri.B.Krishnamoorthi, Chartered Accountant as Scrutinizer to scrutinize the voting process in a fair and transparent manner.

Members are requested to carefully read the instructions given for voting through e–voting in the AGM Notice. Members are also requested to note the following:

1.	Date of completion of dispatch of Notice / Annual Report	26.07.2025
2.	Date and time of Commencement of remote e-voting	19.08.2025 at 9.00 A.M.
3.	Date and time of end of remote e-voting. Remote e-voting will not be allowed after the said date and time.	21.08.2025 at 5.00 P.M.
4.	Cut-off date of determining the members eligible for e-voting / remote e-voting	16.08.2025

Those Members, who are present in the AGM through VC/OAVM facility and had not cast their votes on the resolution through remote e-voting and are otherwise not barred from doing so, shall be eligible to vote through e-voting system during AGM.

A person whose name is recorded in the Register of Members or in the Register of beneficial owners maintained by the depositories as on the cut-off date only shall be entitled to avail the facility of remote e-voting or e-voting at the AGM. The voting rights of Members shall be in proportion to the shares held by them in the paid-up capital of the Company as on the cut-off date. The members who have cast their votes by remote e-voting prior to the AGM may also attend / participate in the AGM through VC/OAVM but shall not be entitled to cast their votes again.

Any person who acquires shares of the Company and become a Member of the Company after the Notice has been sent electronically by the Company and hold shares as of the cut-off date, may obtain the login id and password by following the instructions given in the AGM Notice.

In case the shareholder's email ID is already registered with Company / its Registrar & Share Transfer Agent (RTA) / Depositories, login in details for e-voting are being sent on the registered email address.

If you have not registered your e-mail address with the Company / RTA / Depository you may please follow below instructions for obtaining login details for e-voting.

Member holding shares in physical mode are requested to kindly send a request to the Registrar and Share Transfer Agents of the Company, M/s. MUFG Intime India P Ltd., at **enotices@in.mpms.mufg.com** by providing Folio No., Name of the Shareholders,. scanned copy of the share certificate (front & back), PAN (self attested, Aadhar (self-attested).

Shareholders holding shares in Demat mode please provide DPID-CL ID, Name, Client Mater or Copy of Consolidated Accounts Statement, Copy of PAN (self attested), Aadhar (self-attested) to **enotices@in.mpms.mufg.com** For details relating to remote e-voting, please refer to the Notice of the AGM. If you have any queries relating to remote e-voting, please refer to the Frequently Asked Questions (FAQs) and instavote e-voting manual available at the Help section of **https:\\instavote.linkintime.co.in** or write an email to **enotices@linkintime.co.in** or contact **022 491 86000.** Incase of any grievances connected with facility for voting by electronic voting means, you can write an email to **instameet@linkintime.co.in** call us at telephone **022 49186175.**

The result of voting will be announced by the Company in its website www.veejayterry.com and on the website of M/s. MUFG Intime India P Ltd. This public notice is also available in the Company's website, www.veejayterry.com and in the website of MUFG Intime India P Ltd., **https:\\instavote.linktime.co.in.**

By order of the Board
For Veejay Terry Products Limited
J. VIJAYAKUMAR (DIN 00002530)
MANAGING DIRECTOR

Coimbatore
27.07.2025

ఆహారం వికటించి 65 మందికి అస్వస్థత

- నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలింపు
- విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి
- ఆస్పత్రిలో విద్యార్థుల పరామర్శ

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / తాడూర్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ జ్యోతిరావు పూలే బాలిక గురుకులంలో శనివారం రాత్రి ఆహారం వికటించి 65మందికి విద్యార్థినులు అస్వస్థతకు గురవడంతో వారిని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. కాగా, గురుకులంలో శనివారం సాయంత్రం స్నాక్‌తో పాటు రాత్రి భోజనం చేసిన కొద్దిసేపటికే 9 మంది విద్యార్థినులకు కడుపునొప్పి రావడంతో 108కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు. అనంతరం కడుపునొప్పి, వాంతులతో మరో 56 మంది విద్యార్థులూ అస్వస్థతకు గురవడంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్ ఆస్ప త్రికి చేరుకొని విద్యార్థినులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యసిబ్బందికి సూచించారు.

ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించిన మంత్రి జూపల్లి

ప్రభుత్వాస్పత్రిలో విద్యార్థినులను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అస్వస్థతకు గత కారణాలపై పాఠశాల ప్రిన్సిపాల్, గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్, జిల్లా విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి తల్లితండ్రులకు మంత్రి భరోసా ఇచ్చారు.

ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని మంత్రి తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన మళ్ళీ పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు.

బాధితులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులను సీపీఐ(ఎం) బృందం ఆస్పత్రిలో పరామర్శించారు. వారు మాట్లాడుతూ.. పాఠశాలలో చెడిపోయిన పెరుగును పిల్లలకు ఇవ్వడంతోనే వారు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడినప్పుడు పాఠశాలలో మెనూ అమలు కావడం లేదని, మొత్తం నాసిరకం ఆహార పదార్థాలు ఇస్తున్నట్టు తెలిపినట్టు చెప్పారు. విద్యార్థులను పట్టించుకోవాల్సిన ప్రిన్సిపాల్, వార్డెన్ బాధ్యతారహిత్యంగా ఉండటం వల్లనే ఇలా జరిగిందని, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు.

వివక్ష నుంచి పుట్టిందే " ఊరి చివరి మనిషి"

రాములు ఆత్మకథ ముందు తరాలకు స్ఫూర్తి : సినీ, గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏడు దశాబ్దాల మానసిక సంఘర్షణ, వివక్ష నుంచి పుట్టిందే 'ఊరి చివరి మనిషి' పుస్తకమని ప్రముఖ సినీ, గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ అధికారి జె. రాములు స్వీయకథను అశోక్‌తేజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన దళితులు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తుల ఆత్మకథలను ఎవ్వరు రాయరనీ, మన కథల్ని మనమే రాసుకోవాలని అన్నారు. ఒక వేళ ఎవరైనా రాస్తే అది నరకబడిన జింక కథను వేటగాడు రాసినట్టు ఉంటుందని అభిప్రాయపడ్డారు. మారు గ్రామంలోని దళిత కుటుంబంలో పుట్టిన రాములు చదువు నుంచి మొదలుకుని ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న సంఘర్షణలను ఈ పుస్తకంలో రచయిత దియా విఘ్నేష్ చెప్పిన తీరు బాగుందని అన్నారు. ఇలాంటి పుస్తకాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. మనం జీవితంలో ఎదుర్కొన్న అవమానాలు, వివక్షల నుంచి పాఠం నేర్చుకుని వారికి అందనంత ఎత్తుకు ఎదగాలని అభిలషించారు. ఇలాంటి పుస్తకాలు చదవడం వల్ల మనం ఎంచుకున్న లక్ష్యాలను పట్టుదలగా సాధించేందుకు ఉపయోగపడుతాయని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ వేల సంవత్సరాల నుంచి భారత దేశంలో కుల వివక్ష వేళ్లూను కుని పోయిందని అన్నారు. దానికి చిన్నా.. పెద్ద అనే బేధం లేదని చెప్పారు. ఉన్నత స్థానంలో ఉన్న వారు కూడా బాధితులేనని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో పని చేసిన ఓ దళిత డీఎస్పీ తన కింద పని చేసిన కానిస్టేబుల్ నుంచి కూడా వివక్షను ఎదుర్కొన్నారని ఉదాహరించారు. కులాలు ఉన్నంత కాలం సమాజంలో వివక్ష ఉంటుందనీ, దాన్ని రూపుమాపేందుకు పోరాటమే మార్గమని అన్నారు. పుస్తకాన్ని పరిచయం చేసిన విజ్ఞాన దర్శిని రమేశ్ మాట్లాడుతూ పోలీస్ అధికారిగా గ్రామాల్లో పేర్లు కూడా కులాల నుంచి పలకరించే వ్యవస్థ నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన రాములు తన వృత్తి జీవితంలో ఎన్నడూ రాజీ పడలేదని అన్నారు. ఆయన స్వీయ అనుభవాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 2 నుంచి అమరుల యాదిలో

సామాజిక చైతన్యయాత్ర

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు
- యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ముషీరాబాద్

ఆగస్టు 2 నుంచి 18వ తేదీ వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర నిర్వహిస్తామని, ఈ యాత్రలో గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ(ఎంవీ రమణ), బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ యాత్రల సందర్భంగా గీత కార్మికులకు సేఫ్టీ ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ, స్ఫూర్తిదాతల జీవిత విశేషాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

గీత వృత్తిపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారని, కార్పొరేట్ సంస్థలు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్అప్, కోకోకోలా లాంటి శీతల పానీయాలు తెస్తున్నాయని అన్నారు. దాంతో గీత వృత్తి దెబ్బతింటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఖజానా నింపుకోవడానికి వారికే ప్రోత్సాహం కల్పిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కోటి తాటి, ఈత చెట్లు ఉన్నాయని, కల్లుతో పాటు నీరా, తాటి, ఈత ఉత్పత్తులు తయారుచేసే ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి గీతవృత్తిదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, రూ.12.94 కోట్ల పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేయాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమను ప్రారంభించాలని తెలిపారు. హైదరాబాద్‌లోని నీరా కేఫ్‌ను టెండర్ వేసి వచ్చిన ఆదాయాన్ని గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకట నరసయ్య, జనగాని రాజు గౌడ్, పొన్నం రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీ.ఎం రమేశ్ చంద్రబాబు మనిషే

- బీజేపీ, టీడీపీ స్క్రిప్టును చదువుతున్న రేవంత్ రెడ్డి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భయపడితేనే బీజేపీలోకి వెళ్లానే తప్ప తానెప్పుడు చంద్రబాబు మనిషినేనని బీజేపీ ఎంపీ సీ.ఎం రమేశ్ తనతో చెప్పినట్టు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ భావజాలం, బీజేపీ భావజాలం వేర్వేరని, ప్రాణం పోయినా బీజేపీతో పొత్తు ఉండదని కేసీఆర్ పార్లమెంటు ఎన్నికల ముందే తెల్చిచెప్పారని వెల్లడించారు. బీజేపీ ఏ రకంగానూ తెలంగాణకు పనికొచ్చే పార్టీ కాదని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు చిన్న, పెద్ద బ్రోకర్లు మాట్లాడే మాటలను పట్టించుకోవద్దని కోరారు. సీ.ఎం. రమేశ్ ఇంటికి గతంలో మిత్రునిగా వెళ్లాననీ, తాను, కేటీఆర్ ఆయన ఇంటికి వెళితే తప్పేంటని ప్రశ్నించారు. సీ.ఎం రమేశ్‌కు సంబంధించిన సీసీ ఫుటేజీను తీస్తే ఆయన జీవిత కాలంలో ఎక్కువగా చంద్రబాబు, సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉంటారని ఎద్దేవా చేశారు.

కవిత జైలుకెళితే బెయిల్ ఇచ్చేది కోర్టు అని, ఈ విషయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామని బీజేపీ ఎలా అంటారని సీ.ఎం.రమేశ్‌ను తిరిగి ప్రశ్నించారు. ఆయన బీజేపీ ఆఫీసుకు ఎప్పుడు వెళ్లలేదని, ఆ పార్టీలో ఆయనకు అంత సీన్ లేదని కొట్టిపారేశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ ఎంపీ మధ్యవర్తిత్వం వహించారని కేటీఆర్ ముందే చెప్పారని గుర్తుచేశారు. పథకం ప్రకారం బీజేపీ, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో దేశ ప్రభుత్వాన్ని నడపటంలో కేసీఆర్ కీలకం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ వచ్చి బీఆర్ఎస్ పార్టీలో విలీనం అవుతామన్నా కేసీఆర్ ఒప్పుకోరని చెప్పారు.

సీఎం రేవంత్‌రెడ్డి మానసికస్థితిపై జగదీశ్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గోబెల్స్‌ను మించి అబద్ధాలాడుతూ నటనాకౌశల్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. జైపాల్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ గురించి మాట్లాడలేదనీ, రేవంత్ రెడ్డిని మనిషిలాగా చూడటానికి జైపాల్ రెడ్డి ఇష్టపడలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి విషయంలో జైపాల్ రెడ్డి చేసింది కేసీఆర్ చేస్తున్నారని చెప్పారు. నాడు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి మళ్లీ బనకచర్ల విషయంలోనూ అదే విధంగా దొరికారన్నారు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను బయటపెడుతున్నందుకే కేసీఆర్, కేటీఆర్ పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆయన పక్కన ఉన్నవారితో ఇబ్బంది ఉందనీ, అందుకే ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నారనీ, సీఎంకు భయపడిన ఒక మంత్రి డబ్బా ఫోన్ వాడుతున్నారని తెలిపారు. ఎవరెవరూ బీఆర్ఎస్‌పై రెచ్చిపోతున్నారో వారందరి సంగతి చూస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేత చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇడియట్ మాటలు బంజేయ్

- కేటీఆర్‌కు అద్దంకి దయాకర్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇడియట్ మాటలు బంజేయ్ అంటూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాజీ మంత్రి కేటీఆర్‌ను హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేయడం ఆయనకు వృథా ప్రయాసే అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించే ప్రయత్నం చేస్తే ఆయన అంతకంతకు పైకి ఎదుగుతారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలు సీఎం లక్ష్యంగా చేస్తున్న ఆరోపణలతో బీఆర్ఎస్ పార్టీకే నష్టమని తెలిపారు. రేవంత్‌ను ప్రతిపక్ష నేత కేసీఆర్ ఏమీ చేయలేక ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ తన భాషను మార్చుకోకపోతే తమ టీమ్ బీ రంగంలోకి దిగుతుందని, దాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేరని హెచ్చరించారు. కేసీఆర్‌ను కాపాడుకుంటున్నట్టు కళ్ళుల ఇక ముందు బీఆర్ఎస్ బతికించే పరిస్థితిలో ఉండబోదని తెలిపారు.

కౌశిక్‌రెడ్డి నోరు జాగ్రత్త..

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుసాయికుమార్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని హెచ్చరించారు. ఇదే చివరి హెచ్చరిక అని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే స్థాయి ఉందా? అని ప్రశ్నించారు.

చోళరాజ్య వారసత్వం

- ఆధునిక భారత్‌కు రోడ్‌మ్యాప్
- ప్రధాన మంత్రి అంబేద్కర్ మోడీ
- గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శన

తూత్తుకుడి : చోళరాజ్య వారసత్వం ఆధునిక భారతదేశానికి రోడ్‌మ్యాప్ వంటిదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం తమిళనాడు పర్యటనలో ఉన్న ఆయన ఆదివారం గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శించారు. సంప్రదాయ పంచెకట్టులో మోడీ ఇక్కడకు వచ్చారు. ఆలయ పూజారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ తమిళనాడును పరిపాలించిన రాజేంద్ర చోళ 1, అతడి తండ్రి రాజరాజ చోళుల కాలంలోని సైనిక శక్తిని, పరిపాలనా చతురతను ప్రశంసించారు. చోళ చక్రవర్తులు సాధించిన ఘనతలు స్ఫూర్తిదాయకమని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి రోడ్ మ్యాప్‌ను అందిస్తుందని తెలిపారు. వీరిద్దరి విగ్రహాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. చోళుల కాలంలో సాధించిన ఆర్థిక, సైనిక విజయాలు ఆధునిక భారత్‌కు ప్రేరణ అని తెలిపారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఐక్యతకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. రాజేంద్ర చోళ 1 జయంతి సందర్భంగా జరిగిన ఆది తిరువతిరై ఉత్సవ ముగింపు కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. రాజేంద్ర చోళ 1 గౌరవార్థం ఒక స్మారక నాణెం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి, కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్, రాష్ట్ర మంత్రులు తంగం తెన్నరసు, ఎస్ఎస్ శివశంకర్, లోక్‌సభ సభ్యులు తోల్ తిరుమావళవన్ ఇతరులు పాల్గొన్నారు. మాల్దీవుల పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ శనివారం రాత్రి నేరుగా తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తూత్తుకుడి విమానాశ్రయంలో రూ.450 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించిన కొత్త టెర్మినల్‌ను మోడీ ప్రారంభించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రూ.4,900 కోట్లతో పూర్తి చేసిన వివిధ రహదారులు, రైల్వే లైన్లను ఆయన జాతికి అంకితం చేశారు.

క్యారెక్టర్ ఆర్టిస్టుల్లా వ్యవహరిస్తున్నారు

- జగదీష్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిపై ఎంపీ చామల ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి రాజకీయాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుల్లా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఓట్లు వేయకపోతే చచ్చిపోతానంటూ బ్లాక్‌మెయిల్ చేసిన సూసైడ్ స్టార్ కౌశిక్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగదీష్‌రెడ్డిని టైగర్ కాదు.. ఆయనో ఎలుగుబంటిలాంటి వారని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకోగానే ఈ పాత్రలు రంగంలోకి దిగుతాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వద్ద మంచి పేరు సంపాదించుకోవడం కోసం సొల్లు మాటలు మాట్లాడుతుంటారని తెలిపారు. కల్వకుంట్ల కుంటుంబ దోపిడీకి, వారి అకృత్యాలకు జగదీష్‌రెడ్డే ప్రత్యేక్ష సాక్షి అని పేర్కొన్నారు. ఆయన్ను విచారిస్తే అన్ని వివరాలు బయటకొస్తాయని ప్రభుత్వాన్ని కోరారు

అమెరికాలో రెచ్చిపోయిన దుండగుడు

- వాల్‌మార్ట్ స్టోర్‌లో కత్తితో జనంపై దాడి

వాషింగ్టన్ : అమెరికాలో ఒక దుండగుడు రెచ్చిపోయాడు. మిచిగాన్ ట్రావర్స్ సిటీలోని వాల్‌మార్ట్ స్టోర్‌లో శనివారం రాత్రి జనంపై దాడి చేశాడు. ఈ సంఘటనలో 11 మంది గాయపడ్డారు. బాధితుల్లో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉన్నదని అధికారులు వెల్లడించారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అందుపులోకి తీసుకున్నారు.